TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 97 | శుక్రవారం 05-12-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ఫైబర్ నెట్ కేసులో కీలక పరిణామం

### ఫిర్యాదును వెనక్కి తీసుకున్న మధుసూధన్ రెడ్డి

**విజయవాడ,డిసెంబరు4:**
ఫైబర్ నెట్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మదుసూధన్ రెడ్డి ఫిర్యాదును వెనక్కు తీసుకున్నారు. అయితే ఈ కేసును మూసి వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈ విషయంపై ఏసీబీ కోర్టులో ఫైబర్ నెట్ చైర్మన్‌గా పని చేసిన వైసీపీ నేత గౌతం రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. తాను అక్రమాలను గుర్తించి విచారణ చేయాలని ఎండీ మధుసూదన్‌కి లేఖ రాసినట్లుగా పిటిషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. తాను రాసిన లేఖపై కేసు నమోదైందని.. ఈ కేసు క్లోజ్ చేస్తున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో ప్రొటెక్షన్ క్లోజర్ పిటిషన్ వేశారు గౌతం రెడ్డి. కేసు మూసిచేసే ముందు తన వాదనలు వినాలని పిటీషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. శుక్రవారం ఏసీబీ కోర్టులో ఈ కేసు విచారణకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## హెల్త్ సెక్యూరిటీ బిల్లు

### లోక్‌సభలో ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

**న్యూఢిల్లీ,డిసెంబరు4:** లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే.. ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు. దీనిపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే స్పందించారు. ఈ బిల్లుని తేవడం మంచిదే కానీ.. సెస్ రూపంలో పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. దీని ద్వారా పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఈ ఆదాయం రాష్ట్రాలకు అందదు అని కేంద్రంపై ఆమె ఆరోపించారు. 28 శాతం స్లాబ్ లేనందున బీడి 18 శాతం శ్లాబ్ కిందకి వచ్చింది అని నిర్మలా సీతారామన్ అన్నారు.

# ఎయిర్‌పోర్టు నిర్మించి..
# పరిశ్రమలు రప్పిస్తాం

## ఆదిలాబాద్‌కు వరాల జల్లు...

- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి



**ఆదిలాబాద్,డిసెంబరు4:**
ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటు ందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాల కతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతిం చలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్- 2047 డాక్యుమెంటరీ రూపొం దించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్ర వెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్‌ఆర్ చేపట్టారు. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తి చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.

# గుర్తింపు కోసం
# నేను పనిచేయను..

- రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఎఐ
- 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమికి ప్లాన్
- వేయికోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తాం
- క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్
- నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు




**హైదరాబాద్,డిసెంబరు4:** రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమికి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్టక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

## జగన్ హయాంలో..
# రాష్ట్రానికి చెడ్డపేరు

### సింగపూర్ ప్రభుత్వ పరిశ్రమలను తరిమేయడం వల్లే:చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు 4**
జగన్ ప్రభుత్వ హయాంలో సింగపూర్ ప్రభుత్వ సంస్థలను తరిమేశారని.. దానివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాల్లేవన్న అపప్రథను ఇప్పుడు తొలగించుకున్నామని.. పారిశ్రామికవేత్తల విశ్వాసం పొందగలిగామని అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నా యని తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో జరిగిన 13వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం గత నెల 14, 15 తేదీల్లో విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికిపైగా ఆమోద ప్రక్రియలోకి వచ్చాయని వెల్లడిం చారు. ఒప్పందాలు జరిగిన 45 రోజుల్లోనే శంకుస్థాపనలు జరిగేలా చూడాలని అధికా రులను ఆదేశించారు. తాజా ఎస్ఐపీబీ భేటీలో రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వాటి ద్వారా 56,278 ఉద్యోగాలు దక్కే అవకాశముంది. కంపెనీలకు అవసరమయ్యే నీరు, విద్యుత్, రహదారులు, అనుమతుల్లో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా చూస్తున్నామని సీఎం అన్నారు. ఒప్పందాలు చేసుకున్న ఇరవై రోజుల్లోనే ఆచరణ దిశగా అడుగులు వేస్తున్నాం. విశాఖ సదస్సులో చేసుకున్న ఒప్పందాల్లో ఇప్పటికే రూ.7.69 లక్షల కోట్ల పెట్టుబడులు ఆచరణ లోకి వచ్చాయి. మిగిలిన ఎంవోయూలు కూడా వీలైనంత త్వరగా అమలయ్యేలా అధికారులు చూడాలి. సదస్సు ఒప్పందాలను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేస్తే.. ఈసారి దావోస్ ఆర్థిక సదస్సులో మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఇకపై ఎస్ఐపీబీతో పాటు ఎంవోయూలపైనా సమీక్షిస్తా. కలెక్టర్లు కూడా దృష్టిపెట్టాలి. భూముల కేటాయింపులో ఎలాంటి ఫిర్యాదులూ రాకూడదు. ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు కావాలి. లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీలు వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటమ్ వ్యాలీకి సలహా సంఘాన్ని నియమించాలి. మెంటరింగ్, మానిటరింగ్, వెంచర్ క్యాపిటల్‌పై ఈ సలహాసంఘం పనిచేయాలి. ఏఐ బేసిక్స్‌ను ఏడో తరగతి నుంచే బోధించాలి. ప్రభుత్వ రంగ సంస్థలు వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఏఈ వంటి దేశాల్లో ప్రభుత్వ సంస్థలు రూ.లక్షల కోట్ల సావరిన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తుంటాయి. ఏపీ కూడా రూ.500 కోట్లతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. పశుసంపద పరిశ్రమ రూ.8 లక్షల కోట్లకు చేరాలి. 13 సమావేశాల ద్వారా ఇప్పటికి రూ.8.28 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలను ఎస్ఐపీబీ ఆమోదిం చింది. గురువారం ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు ఆమోదం తెలిపింది. మొత్తం 31 కంపెనీల ప్రతిపాదనలను అంగీకరించింది. వీటిలో చింతా ఎనర్జీ గనేకో త్రీ ఎనర్జీ శ్రేష్ఠ రెన్యువబుల్ క్యూలైటెక్ తదితరాలు ఉన్నాయి.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్
# భారీ భూ కుంభకోణం

### పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే కుట్రలు

- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 3 :**
హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడు తున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆం "ఆరోపించారు. ఒకప్పుడు ప్రభు త్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శిం చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకో వాలన్నారు.పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకో మని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రా మిక భూముల బదలాయింపు పై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటిం చింది. ఈ సందర్భంగా హమా లీలతో మాట్లాడారు. అనం తరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.40 00కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్న దని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు.

## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

### - భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు - ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 3**
భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

# హిడ్మా,శంకర్‌లది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్...

**కలప వ్యాపారి చేసిన ద్రోహం వల్లనే చిక్కారు**

**మరో 50 మందిని అరెస్ట్ చేసారు ..**

**ఆపరేషన్ కాగర్ తో ఆదివాసులపై దాడులు....**

**దండకారణ్యంలోని ఖనిజ సంపద అదానీ అంబానీ లకు కట్టబెట్టడమే మోడీ ,షా , ప్లాన్**

**తొవ్వస్వాగతం ప్రతినిధి ,హైదరాబాద్, డిసెంబర్ 21:** మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది హిడ్మాతో పాటు శంకర్ లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్ లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే.నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన



డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఇక దండకారణ్యంలో ఆపరేషన్ కాగర్ పేరుతో ఆదివాసీలపై దారుణంగా దాడులు జరుగుతున్నాయని విలువైన ఖనిజ సంపద ను అదానీ , అంబానీ లకు కట్టబెట్టడానికి మోడీ ,షా గట్టిగ్గా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు , ఆదివాసీల దాడులను తిప్పికొట్టాలని ప్రజాసంఘాలు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు,

# రూ.260.45 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన

**పట్టణ మౌలిక వసతులు, విద్య, మహిళా సాధికారత, భద్రతా వ్యవస్థకు ప్రాధాన్యం**

**ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రారంభోత్సవాలు**

**ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం**





**ఆదిలాబాద్, 04 డిసెంబర్** ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో రూ.260.45 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సహా ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణంలోని 49 వార్డుల సమగ్రాభివృద్ధికి రూ.18.70 కోట్లు కేటాయించబడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఈ నిధులు వినియోగించనున్నారు. మహిళా సాధికారతలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద రూ.1.75 కోట్లతో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. అదనంగా రూ.19.69 కోట్లతో 160 సంఘాలకు రుణాల మంజూరు చేపట్టనున్నారు. విద్యా రంగంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టనున్నారు. ఆధునిక బోధన, సౌకర్యాలు, వసతి వంటి అంశాలతో కూడిన ఈ స్కూల్ పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది. అలాగే మహాలక్ష్మివాడ, విద్యానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2 కోట్లతో అదనపు గదులు, ఆధునికీకరణ చేయనున్నారు. పట్టణ శాంతి భద్రతను దృష్టిలో ఉంచుకుని రూ.11.93 కోట్లతో 18 పోలీస్ క్వార్టర్స్, రూ.2.6 కోట్లతో 3 ఇంటెలిజెన్స్ క్వార్టర్స్, రూ.2 కోట్లతో భరోసా కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, భద్రతా వ్యవస్థ బలోపేతానికి ఈ సదుపాయాలు దోహదపడనున్నాయి. పట్టణ పరిశ్రమల అభివృద్ధి, ప్రజల జీవన విధానంలో కీలకం అయిన విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు రూ.231.24 లక్షలతో కొత్త 33/11 %ఖ% సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇది నిరంతర విద్యుత్ సరఫరా, పరిశ్రమలకు శక్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ అభివృద్ధికి పునాది వేస్తున్న ఈ ప్రాజెక్టులు పట్టణ మౌలిక వసతులను బలోపేతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.

# భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్..

**- ప్రధాని మోదీ ఘన స్వాగతం - రెండు రోజుల పర్యటనకు ఢిల్లీకి వచ్చిన పుతిన్**

**- భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశంలో కీలక ఒప్పందాలు - అణు విద్యుత్, వాణిజ్యం, ఆరోగ్యం సహా పలు రంగాల్లో చర్చలు**



**న్యూఢిల్లీ, 04 డిసెంబర్** భారత్-రష్యా సంబంధాల్లో కీలక మలుపుగా భావిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ రెండు రోజుల పర్యటన కోసం నేడు ఢిల్లీకి చేరుకున్నారు. పాలం ఎయిర్‌పోర్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్వాగతం పలకడం, ఆత్మీయ ఆలింగనం పంచుకోవడం ఈ పర్యటన ప్రాముఖ్యతను ప్రతిబింబించింది. విమానాశ్రయంలో కళాకారుల సాంప్రదాయ నృత్యాలతో పుతిన్‌కు ఘన స్వాగతం పలికారు. భారత్-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య అణు విద్యుత్, ఇంధనం, పరిశ్రమలు, సంస్కృతి, వ్యవసాయం వంటి రంగాల్లో కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. పుతిన్ గౌరవార్థం ప్రధాని మోదీ గురువారం రాత్రి విందు ఏర్పాటు చేయనున్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో అధికారిక స్వాగతం అనంతరం ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం, భారత్-రష్యా ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. దాదాపు ఒక దశాబ్దం తరువాత, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంతో భద్రతా అంశాలు, ప్రపంచ రాజకీయ పరిస్థితులపై కూడా ఇరు దేశ నేతలు చర్చించే అవకాశముంది భారత్%-%రష్యా ద్వైపాక్షిక వాణిజ్యంలో ఉన్న సమతుల్యత లోటును తగ్గించేందుకు భారత్ ప్రయత్నాలు చేపట్టింది. ఔషధాలు, ఆటోమొబైల్స్, వ్యవసాయ ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు వంటి రంగాల్లో రష్యాకు భారత ఎగుమతులు పెంచే దిశగా చర్చలు తీసుకునే అవకాశం ఉన్నది. దీంతో భారత ఉత్పత్తులకు భారీ మార్కెట్ లభించడమే కాకుండా, దేశీయ పరిశ్రమలు, రైతులకు లాభదాయక పరిస్థితులు సృష్టించబడతాయి. రష్యా అధ్యక్షుడితో పాటు పలు వ్యాపార ప్రతినిధులు కూడా వచ్చారు. షిప్పింగ్, ఆరోగ్య సంరక్షణ, ఎరువులు, టెక్నాలజీ, రవాణా రంగాల్లో ఒప్పందాలు, అవగాహన పత్రాలు కుదిరే అవకాశాలు ఉన్నాయి. అదనంగా ఇరు దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి, శాస్త్రీయ పరిశోధన, నైపుణ్య అభివృద్ధి రంగాల్లో కొత్త భాగస్వామ్యాలు ఏర్పడతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటనతో భారత్-రష్యా సంబంధాలు రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మక రంగాల్లో మరింత బలపడతాయని, ఇరు దేశాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# భారత్ భద్రతా వ్యవస్థకు కొత్త సవాల్?

**భారత-చైనా సరిహద్దులో 'స్పై రోబో' కలకలం**

**ఎల్‌ఏసీ వద్ద చైనా రోబో కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్**

**భవిష్యత్తులో యుద్ధాలు "టెక్నాలజీ వర్సెస్ టెక్నాలజీ"గా మారనున్నాయన్న సంకేతాలు**

**భారత సైనిక కదలికలను ట్రాక్ చేయడానికే ఉపయోగిస్తున్నారన్న అనుమానాలు**



**న్యూ ఢిల్లీ, 04 డిసెంబర్** భారత్-చైనా సరిహద్దులో ఒక స్పై రోబో కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎల్‌ఏసీ సమీపంలోని ఎత్తైన ప్రాంతంలో కనిపించిన ఆ రోబో చైనాకు చెందినదిగా భావిస్తున్నారు. ఇది చైనా భద్రతా వ్యవస్థ నిఘా కోసం ప్రత్యేకంగా మోహరించిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధాలు ఎప్పుడూ సైనికులు, ఆయుధాలు, క్షిపణులతో జరిగేవి. కానీ ప్రస్తుతం డ్రోన్లు, రోబోట్లు, ఆటోనమస్ వ్యవస్థలు ఆధారంగా యుద్ధాలు సాగుతున్నాయి. భవిష్యత్తులో "మనుషుల వర్సెస్ రోబోలు" యుద్ధాలు జరిగే అవకాశం ఉందన్న సంకేతాలు ఈ ఘటనతో మరింత బలం పొందుతున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో హ్యూమనాయిడ్ ఆకారంలో ఉన్న రోబో ఎత్తైన ప్రాంతంలో నిలబడి ఉన్నట్లు కనిపిస్తోంది. దీనిని సరిహద్దుల్లో నిఘా పనుల కోసం స్పై రోబోగా చైనా ఉపయోగిస్తోందని కొంతమంది చెబుతున్నారు. రోబో చలనాలు, కెమెరా వ్యవస్థలు, సెన్సార్లు భద్రతా దళాల కదలికలను ట్రాక్ చేయవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారత సరిహద్దు ప్రాంతాల్లో చైనా ఇప్పటికే అత్యాధునిక డ్రోన్లు, ఆటోనమస్ వాహనాలు, రోబోటిక్ పరికరాలను ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్నట్లు పలు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ రోబో కూడా అదే వ్యూహంలో భాగమై ఉండవచ్చని నిపుణుల అభిప్రాయం. ఇప్పటికే చైనా సైన్యం టెక్నాలజీ ఆధారిత యుద్ధ సామర్థ్యాన్ని విస్తృతం చేయడానికి భారీగా పెట్టుబడులు పెట్టింది. దాని ప్రభావం సరిహద్దుల్లో స్పష్టంగా కనిపిస్తున్నట్లు ఈ వీడియోలు సూచిస్తున్నాయి. ఈ రోబోకు సంబంధించిన అధికారిక సమాచారం బయటకు రానప్పటికీ, దాని విజువల్స్ భారత భద్రతా వ్యవస్థలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యూహాల అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వస్తున్న కాలంలో సరిహద్దు రక్షణలో యుద్ధ టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతోంది, అందుకు భారత్ కూడా తగిన విధంగా సిద్ధమవ్వాల్సిన అవసరం ఉంది.

## సిటీ పోలీసులలో గొప్ప మార్పుకు శ్రీకారం

**452మంది సిబ్బందికి ప్రత్యేక శిక్షణ**

**ఉత్తర మండల ట్రాఫిక్ సిబ్బందికి తొమ్మిది రోజుల శిక్షణ**

**పనితీరు మెరుగుదలకు, పౌర సేవాభావం పెంపు లక్ష్యం**

**మోటార్‌సైకిల్ తయారీ సంస్థ సహకారంతో రోడ్డు భద్రతా మాడ్యూల్**





**హైదరాబాద్, 04 డిసెంబర్** హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో పోలీసుల నైపుణ్యం, ప్రవర్తనా ప్రమాణాలు, ప్రజా సేవ ధోరణిని మెరుగుపరిచేందుకు చేపట్టిన ప్రగతిశీల కార్యక్రమం 'ఒక గొప్ప మార్పుకు ఇదే (శ్రీకారం)' విజయవంతంగా నిర్వహించబడింది. సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆలోచనతో రూపొందిన ఈ కార్యక్రమం, ఉత్తర మండల ట్రాఫిక్-1 విభాగం సిబ్బందికి 24 నవంబర్ నుంచి 3 డిసెంబర్ వరకు నిర్వహించారు. ఈ శిక్షణలో 452మంది సిబ్బంది – ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా పోలీస్ సిబ్బంది, హోం గార్డులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) జోయెల్ డేవిస్, డీసీపీ ట్రాఫిక్-1 రాహుల్ హెగ్డే, అడ్డిషనల్ డీసీపీ సి. వేణుగోపాల్ పర్యవేక్షించారు. సజ్జనార్ రూపొందించిన కరికులమ్ ఆధారంగా అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ శిక్షణ ఇచ్చారు. రోడ్డు భద్రత, ప్రజలతో వ్యవహార శైలి, ఒత్తిడి పరిస్థితుల్లో నిర్ణయం తీసుకోవడం, ట్రాఫిక్ నిర్వహణ, చట్టపరమైన అవగాహన వంటి అంశాలపై తరగతులు నిర్వహించారు. శిక్షణ సమయంలో ఆతిథ్యం, ఆహార సదుపాయాలు, నిర్వహణ అత్యుత్తమంగా ఉన్నట్లు పాల్గొన్న సిబ్బంది పేర్కొన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని పురస్కారాలతో సత్కరించారు. బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలోని హీరో పార్క్‌లో శిక్షణ నిర్వహించగా, హీరో మోటార్స్ రోడ్డు భద్రతా మాడ్యూల్‌ను అందించడంతో పాటు విజేత లకు బహుమతులు అందజేసింది. కార్యక్రమం పూర్తయ్యాక, అధికారులు, సిబ్బంది పబ్లిక్ సర్వీస్ పట్ల నూతన నిబద్ధత, వృత్తిపరమైన ధోరణి, ప్రజా అనుకూల వైఖరితో బాధ్యతలు నిర్వర్తించేందుకు సంకల్పించారు. హైదరాబాద్ ట్రాఫిక్ వ్యవస్థ ఆధునీకరణ, పోలీసుల నైపుణ్యాభివృద్ధి, పౌర సేవల మెరుగుదలకు ఈ కార్యక్రమం ప్రభావవంతంగా పనిచేస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

రాయికల్, డిసెంబర్ 4:




రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం...షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇందులో 157మందికి కంటి పరీక్షలు చేయగా 34మందిని ఆపరేషన్ అవసరమని గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్ మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 2943 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి, డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య, డీసీలు మ్యాకల రమేష్, కాటిపెల్లి రామ్ రెడ్డి, సభ్యులు మచ్చ శేఖర్, కొమ్ముల ఆదిరెడ్డి, దాసరి గంగాధర్, కట్కం కళ్యాణ్, గంట్యాల ప్రవీణ్, కనపర్తి శ్రీనివాస్, గ్రామీణ వైద్యులు మండలోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి నికేతన్ స్కూల్లో ప్రేరణాత్మక సదస్సు

**ప్రముఖ విద్యావేత్త అవినాష్ కుమార్ పలాడీ**

మహబూబ్నగర్

శేషాద్రి నగర్ లో ఉన్న ప్రశాంత్ నీకేతన్ స్కూల్ కు ప్రముఖ విద్యావేత్త అవినాష్ కుమార్ పలాడీ హాజరయ్యి విద్యార్థినీ విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలతో విద్యార్థుల్లోని సృజనాత్మకతను పరిశీలించడం జరిగింది. ధన్బాద్ నుండి ఐఐటి లో గోల్డ్ మెడల్ సాధించి ఇస్రో తిరుపతిలో పీజీ పూర్తి చేసుకొని ప్రస్తుతం దేశంలోని అగ్రశ్రేణి విద్యాసంస్థాయిన ఐఐఎస్సీ బెంగళూరులో పీహెచ్డీ చేస్తున్నారు. చదువు అంటే మార్కులు ఒక్కటే కాదని క్రమశిక్షణతో లక్ష్యసాధన ముఖ్యమని భావించాలి. ఈ సందర్భంగా ఆస్ట్రో ఫిజిక్స్ సంబంధించి కొన్ని ప్రశ్నలకు విద్యార్థుల నుండి సమాధానాలను రాబట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలరాజు కరస్పాండెంట్ కెప్టెన్ శ్రీనివాసులు డైరెక్టర్ శిరీష మరియు అకాడమీ డైరెక్టర్ అనిల్ కుమార్ తో పాటు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## దత్త జయంతి వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం

**శేరిలింగంపల్లి డిసెంబర్ 4:**

గచ్చిబౌలి డివిజన్ లోగల నేతాజీనగర్ లో శ్రీశ్రీశ్రీ దత్త జయంతి ని పురస్కరించుకుని శ్రీసాయి బృందావన క్షేత్రంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ . ఆలయ పండితులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని, రాగం అనిరుధ్ యాదవ్ ని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం దత్తాత్రేయ జయంతి వేడుకల్లో భాగంగా అభిషేకాలు, గణపతి, నవగ్రహ, రుద్రహోమ మాలను నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు రాఘవేంద్ర శర్మ, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక సంఘ అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్, స్వరూప, భక్తులు పాల్గొన్నారు.

## తొలి విడతలో 395 గ్రామాల్లో ఏకగ్రీవం

## అగ్రస్థానంలో వికారాబాద్

**4,236 గ్రామాలకు నోటిఫికేషన్, 22,330 నామినేషన్లు**

**3,836 గ్రామాల్లో ఎన్నికలు, 395 గ్రామాలకు ఏకగ్రీవం**

**13,127 మంది సర్పంచ్ అభ్యర్థుల మధ్య పోరు**

హైదరాబాద్, 04 డిసెంబర్

తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మూడో తేదీ నామినేషన్ల ఉపసంహరణ పూర్తయ్యాక, బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. మొత్తంగా 4,236 గ్రామాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, వాటిలో 22,330 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో బుజ్జగింపులు, రాజీ ప్రయత్నాల ఫలితంగా తొలి విడతలో 395 గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవ గ్రామాల సంఖ్యలో వికారాబాద్ జిల్లా అగ్రస్థానం దక్కించుకుంది. ఈ జిల్లాలో 39 గ్రామాలు ఏకగ్రీవం కాగా, 33 గ్రామాలతో ఆదిలాబాద్ జిల్లా రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా కరీంనగర్ జిల్లాలో కేవలం మూడు గ్రామాలు, హనుమకొండ, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో నాలుగు గ్రామాలు చొప్పున మాత్రమే ఏకగ్రీవం అయ్యాయి. మరోవైపు ఐదు గ్రామాల్లో నామినేషన్లు దాఖలు కాకపోవడంతో, ఎన్నికల నిర్వహణపై అధికారులు ప్రత్యేక నిర్ణయం తీసుకోనున్నారు. ఏకగ్రీవ ప్రక్రియ ముగియడంతో, తొలి విడతలో 3,836 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్ పదవికోసం మొత్తం 13,127 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే 37,440 వార్డులలో, 27,960 వార్డులకు ఎన్నికలు, మిగిలిన 9,331 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని అధికారులు ప్రకటించారు. సర్పంచ్ పదవికి దాదాపు 22,000 నామినేషన్లు నమోదు కాగా, 8,095 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మొత్తం 4,236 గ్రామాలకు నోటిఫికేషన్ ఇచ్చిన తొలి విడతలో, ఏకగ్రీవమైన 395 గ్రామాలు మినహా 3,836 గ్రామాలకు 11వ తేదీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల పనులు పూర్తయిన అనంతరం, వచ్చే వారం రోజుల పాటు ప్రచార పోరు జిల్లాల్లో వేడెక్కనున్నదని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఎన్నికల ప్రక్రియ, రిజర్వేషన్‌లలో జోక్యం చేసుకోలేం: తెలంగాణ హైకోర్టు

**ఆరు పిటిషన్‌లపై విచారణ అనంతరం కీలక వ్యాఖ్య**

**పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లపై కోర్టు స్పష్టీకరణ**

**సంబంధిత కులాలు లేనిచోట ఎన్నికలు నిర్వహించబోమని ఎన్నికల సంఘం**



హైదరాబాద్, 04 డిసెంబర్

తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌ల వ్యవహారంలో ఆదిలోనే కోర్టు జోక్యం చేసుకోలేమని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది. రిజర్వేషన్ కేటాయింపులను వ్యతిరేకిస్తూ దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారణ జరిపిన కోర్టు, ఎన్నికల ప్రక్రియలో నేరుగా జోక్యం సరికాదని వ్యాఖ్యానించింది. పిటిషనర్లు, ఎస్సీ%-%ఎస్టీ జనాభా లేని ప్రాంతాల్లో కూడా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను రిజర్వ్ చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ల కేటాయింపులో తప్పులు జరిగాయని వాదించారు. రిజర్వేషన్‌ల వల్ల ఎన్నికల్లో ప్రతిస్పర్ధించే అవకాశాలు కోల్పోతున్నామంటూ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, సంబంధిత కులానికి చెందిన అభ్యర్థులు లేనిచోట ఎన్నికలు నిర్వహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కోర్టును సమాచారం అందించింది. నాణ్యమైన ఎన్నికల ప్రక్రియ నిర్వహణ బాధ్యత దృష్ట్యా, ప్రాంతీయ సామాజిక వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం వాదనలు, చట్టపరమైన పరిమితులను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, పిటిషన్‌లపై విచారణను ముగిస్తూ, ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ విధానంలో కోర్టు జోక్యం అవసరం లేదని తేల్చిచెప్పింది. ఎన్నికల ప్రక్రియపై కోర్టు ఆంక్షలు విధిస్తే, పూర్తి ఎన్నికల షెడ్యూల్ ప్రభావితమయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

# నారాయణపేటలో ఏసీబీ దాడులు

**ఆదాయానికి మించిన ఆస్తులపై కేసు నమోదు**

**ఆరు ప్రదేశాల్లో సోదాలు, భూములు-బంగారం స్వాధీనం**

**కోట్ల రూపాయల ఆస్తులు గుర్తించిన ఏసీబీ**



నారాయణపేట, 04 డిసెంబర్

రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌పై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై కేసు నమోదవడంతో, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విశాల స్థాయి సోదాలు నిర్వహించారు. గురువారం నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులో ఉన్న వసుధ రైస్ మిల్లును ఏసీబీ బృందం తనిఖీ చేయగా, మరిన్ని అనుమానాస్పద ఆస్తుల వివరాలు బయటపడ్డాయి. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, శ్రీనివాస్ నివాసం, బంధువులు, స్నేహితులు, సహచరులకు చెందిన మొత్తం ఆరు ప్రదేశాల్లో ఒకేసారి సోదాలు జరిగినట్లు తెలిపారు. ఈ చర్యలో భాగంగానే రాయదుర్గ్‌లోని మైహోం భుజా ప్రాంతంలో ఒక ప్లాట్, నారాయణపేటలో కోట్ల రూపాయల విలువైన ఎంఎస్ వసుధ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కర్నాటక మరియు అనంతపూర్ జిల్లాల్లో 11 ఎకరాల చొప్పున వ్యవసాయ భూములు, మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్లాట్లు, నారాయణపేటలో మూడు ప్లాట్లకు సంబంధించిన పత్రాలు గుర్తించినట్లు వెల్లడించారు. ఇళ్లలో జరిగిన తనిఖీల్లో పెద్ద మొత్తంలో నగదు, బంగారం, వెండి స్వాధీనం అయింది. శ్రీనివాస్ సోదరుల ఇండ్ల నుంచి 5 లక్షల నగదు, 1.6 కిలోల బంగారు ఆభరణాలు, 770 గ్రాముల వెండి, ఒక కియా కారు, ఇన్నోవ కార్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన స్థిరాస్తుల మార్కెట్ విలువ, డాక్యుమెంట్ విలువ కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ వెల్లడించింది. శ్రీనివాస్ ఆస్తులపై కేసు నమోదు చేసిన అనంతరం, ఆస్తుల ఉత్పత్తి, డబ్బు ప్రవాహంపై విచారణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ ఆస్తులు ఎవరెవరికి, ఎలాంటి మార్గాల్లో బదిలీ అయ్యాయనే అంశంపై ఏసీబీ ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. సోదాల సమయంలో సీఐ ఆకుల శ్రీనివాసులు, పౌర సరఫరాల డీటీ గురు రాజారావు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రాచకొండ, సైబరాబాద్ పోలీస్ వెబ్‌సైట్లు హ్యాక్

**మాల్వేర్ దాడితో వెబ్‌సైట్లు నిలిచిపోయిన పరిస్థితి**

**అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్**

**భద్రత పర్యవేక్షణలో ఎన్ఐసీ, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పనులు ప్రారంభం**

హైదరాబాద్, 04 డిసెంబర్




తెలంగాణ పోలీస్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లపై సైబర్ దాడి చేశారు. సుమారు పది రోజులుగా రెండు కమిషనరేట్ల అధికారిక వెబ్‌సైట్లు పనిచేయకపోవడం వల్ల పౌరులకు, పోలీస్ శాఖకు అసౌకర్యం కలిగినట్లు సమాచారం. ఇదే సమస్యను కొద్ది రోజుల క్రితం హైకోర్టు వెబ్‌సైట్ కూడా ఎదుర్కొనడం సైబర్ భద్రతపై ఆందోళనలు పెంచింది. ప్రాథమిక పరిశీలనలో వెబ్‌సైట్లలోకి మాల్వేర్ చొరబడి సర్వర్లను దెబ్బతీసిందని అధికారులు భావిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే పోలీస్ సమాచారం బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. ఈ పరిణామంతో రెండు కమిషనరేట్లు సర్వర్లను డౌన్ చేసి, సమస్యను ఎన్ఐసీ (జాతీయ ఇన్ఫర్మేటిక్స్ కేంద్రం) దృష్టికి తీసుకెళ్లాయి. సమస్యను పరిష్కరించేందుకు ఐటీ బృందాలు, ఎన్ఐసీ నిపుణులు కలిసి సర్వర్ల పునరుద్ధరణ పనులు చేపట్టాయి. వెబ్‌సైట్లను తిరిగి ఆన్‌లైన్ చేయడానికి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు, భద్రతా ప్యాచ్‌లు అమలు చేస్తున్నారు. భవిష్యత్తులో హ్యాకింగ్ అవకాశం ఉండకుండా అధునాతన ఫైర్‌వాల్స్, భద్రతా ఆడిట్ నిర్వహిస్తున్నారు. సైబర్ దాడి వెనుక ఉన్న ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ డిజిటల్ ఫరెన్సిక్ పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా, ఇలాంటిదే దాడి పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లను కూడా ప్రభావితం చేసినట్లు సమాచారం. డార్క్ వెబ్‌లో 22 ప్రభుత్వ వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంది అని నిపుణులు హెచ్చరించారు. సైబర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ డిజిటల్ మౌలిక సదుపాయాల భద్రతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉద్భవించింది.

# ప్రజల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం: కవిత

**- ఉప్పల్ ఫ్లైఓవర్ పనుల్లో ఎనిమిదేళ్ల ఆలస్యం - పనుల పురోగతిని పరిశీలించిన జాగృతి అధ్యక్షురాలు**

**- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం లేకపోవడమే ఆలస్యానికి కారణం - పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్**

హైదరాబాద్, 04 డిసెంబర్



ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను స్వయంగా సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పనుల ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిదేళ్లుగా నిర్మాణం సాగుతున్నా, ప్రజల సమస్యలు అలాగే ఉన్నాయంటే ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసం తగ్గిపోయిందని ఆమె వ్యాఖ్యానించారు. శాసన మండలిలో ఈ అంశంపై ప్రస్తావించినప్పుడు, మంత్రి కోమటి రెడ్డి హామీ ఇచ్చినా, పరిస్థితిలో మార్పు లేదని పేర్కొన్నారు. కవిత మాట్లాడుతూ, “ఎనిమిదేళ్లుగా కడుతున్నారంటే ప్రజల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థమవుతోంది. ఈ ఫ్లైఓవర్ వల్ల ఘట్కేసర్ వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాలని లక్ష్యం. కానీ కాంట్రాక్టర్ మారినా, పని మాత్రం ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది” అని అన్నారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కోసం జాగృతి జనం బాటలో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కోఆర్డినేషన్ లేకపోవడమే పనుల ఆలస్యానికి ప్రధాన కారణం అని కవిత ఆరోపించారు. “కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు పూర్తిచేయించాలి. ఈ ప్రాంత ఎంపీ ఈటల రాజేందర్ ఇక్కడికి వచ్చి పరిస్థితి చూడాలి. ఇది సెంట్రల్ ప్రాజెక్ట్ కనుక బీజేపీ ఎంపీగా బాధ్యత తీసుకోవాలి” అని ఆమె అన్నారు. “స్థానిక ఎమ్మెల్యే కూడా నిరసన తెలుపుతూ, వెంటపడుతూ పనులు చేయించాలి. కేంద్రం, రాష్ట్రం కలిసి తక్షణమే నిర్మాణాన్ని పూర్తి చేయాలి. లేదంటే జాగృతి సంస్థ ప్రభుత్వం వెంట పడి పనులు చేయిస్తుంది” అని కవిత హితవు పలికారు.



# బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్

## స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్



గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి–ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.

# నేను సానుభూతి కోరుకోవడం లేదు

### రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి

తాను ఎవరి సానుభూతి కోసం పాకులాడటం లేదని దర్శకుడు రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాను ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనని పేర్కొన్నారు. తన నుంచి బ్రేకింగ్ న్యూస్‌లు, ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలు ఆశించవద్దని అన్నారు. సమంత – రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్న తర్వాత అందరూ తనపై జాలి చూపిస్తున్నారని.. కానీ, తాను ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి ఆశీర్వాదాలు నాకు అందుతున్నాయి. కానీ, నేను ప్రస్తుతం ఎలాంటి విషయాల గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేను. ఎందుకంటే మా గురువు క్యాన్సర్ బారిన పడినట్లు ఇటీవల తెలిసింది. నేను ఆయన కోసం ప్రార్థిస్తున్నాను. నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. నా సోషల్ మీడియా ఖాతాలను నేనే నిర్వహిస్తాను. నేను మా గురువు గురించి ఆలోచిస్తూ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నా.

ఆ కారణంగా మీ అందరికీ స్పందించలేను. నా బాధను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా నుంచి ఎలాంటి బ్రేకింగ్ న్యూస్‌లు ఆశించకండి. మీడియా వారు నాపై సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. అందరూ సంతోషంగా ఉండాలని నేనెప్పుడూ కోరుకుంటాను‘ అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం

### నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.

# ప్రముఖ నిర్మాత శరవణన్ మృతి

## నివాళి అర్పించిన పలువురు ప్రముఖులు



ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ నటుడు సూర్య భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, సూర్య తండ్రి శివకుమార్ తదితరులు నిర్మాత భౌతిక కాయానికి నివాళు లర్పించారు. సూర్య నటించిన 'పెరళగన్' (సుందరాంగుడు), 'వీడొక్కడే' తదితర చిత్రాలు ఏవీఎం ప్రొడక్షన్స్‌లోనే తెరకెక్కాయి. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. శరవణన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను చిన్న వయసులో.. శరవణన్‌ను కలిశానని, ఏవీఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని విశాల్ గుర్తుచేసుకున్నారు.

### ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల

# డెస్టినేషన్ వెడ్డింగ్

### పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక

టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ –రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరపున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్–రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

https://epaper.thovvanews.in

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
జనరల్ న్యూస్
శుక్రవారం,05-12-2025

# ఉత్తుత్తి సెలవులు బడిపంతులు డుమ్మాలు

## నువ్వొక రోజురా ..నేనొక రోజు వస్తా .......పరస్పర సహకారం తో ఉపాధ్యాయుల సెలవులు

**డుమ్మా కొట్టడానికి తండాలనే ఎంచుకుంటున్న టీచర్లు**


**పేరుకు బడిలో సెలవు చిట్టి ... రికార్డులో మాత్రం సెలవు ఉండదు**



తొవ్వ ,స్వాగతం :డిసెంబర్ 4

**నర్సింహులపేట,డిసెంబర్.04:**

పేరుకు సెలవు చిట్టి రాసి ఎవరైనా వస్తే చూపించండి అంటు , రికార్డులోమాత్రం సెలవు లేకుండ ఉత్తుత్తి సెలవులు పెడుతూ బడిపంతులు డుమ్మాలు కొడుతున్నారు . నువ్వొక్క రోజు.. నేనొక్క రోజు అంటూ..ఒకరు సెలవు పెట్టకున్నా.. ఇద్దరూ హాజరులోనే ఉన్నటు చూపిస్తూ ..బడి నడిపిస్తున్నారు వివరాల్లోకి వెళితే .గురువారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం దాసుతండా ప్రాథమిక పాఠశాలకు తొవ్వ ప్రతినిధి సందర్శనకు వెళ్లగా..ఆరుగురు విద్యార్థుల ఆ పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా.. హాజరయ్యేది మాత్రం ఒక్క ఉపాధ్యాయుడే... సరిగ్గా చెప్పాలంటే విద్యార్థులు ఐదుగురు మాత్రమే హాజరవుతున్నారు.వీరికి బోధించాల్సిన ఆ ఇద్దరు ఉపాధ్యాయులు ఏ ఒక్క రోజు సక్రమంగా వచ్చిన సందర్భాలు లేవంటూ తండా వాసులు చెబుతున్నారు.నువ్వొక్క రోజు.. నేనొక రోజు అంటూ ఒకరు సెలవు పెట్టకుండానే ఒకరు సెలవులో ఉన్నారంటూ వచ్చిన వారికి సమాధానం చెబుతారు ఈ డుమ్మా ఉపాధ్యాయులు.ఈ విషయంపై స్థానిక మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావును వివరణ కోరగా ఆ ఉపాధ్యాయుడు సెలవులో లేడని సెలవుకు పర్మిషన్ కూడా ఇవ్వలేదని తెలిపారు.సర్కార్ పాఠశాలల బలోపేతం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ 20మంది విద్యార్థులు ఉన్న చోట ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండాలన్నా విద్యాశాఖ నిబంధనలను మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.ఉపాధ్యాయుల హాజరు కొరకు ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టినా కూడా ఈ విధంగా ఉత్తుత్తి సెలవులతో హాజరు పొందుతుండడంతో ఆ ఉపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# వికలాంగుల చైర్మన్ వీరయ్యకు ఆత్మీయ సన్మానం



**తొవ్వ స్వాగతం ,హన్మకొండ ,డిసెంబర్ 04బీ**

పెరిక కులస్తులు ఐక్యంగా ఉంటే అభివృద్ధి సులభమని, ఆ దిశగా తెలంగాణ పెరిక కుల పెద్దలు ఆలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన వీరయ్యను కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి సంగని మల్లేశ్వర్ తన ఇంటి వద్ద గురువారం ఏర్పాటు చేసిన మర్యాదపూర్వక సమావేశంలో పెరిక కుల పెద్దలతో ఆయన మాట్లాడారు. సేవే ప్రధాన లక్ష్యంగా వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో జి ఓ లను తీసుకొచ్చి, ఎంతో మందికి మేలు చేస్తున్నానని, పెరిక కులస్తులకు కార్పొరేషన్ సాధనలో కూడా నా వంతుగా కృషి చేశానని, రాజకీయంగా ఎంతో చైతన్యం చెందిన పెరిక కులస్తులు ఐక్యంగా కొనసాగితే నా వంతుగా సహకరించి ప్రభుత్వం తరపునుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అప్పని సతీష్, చింతం ప్రవీణ్ కుమార్, దిడ్డి ధనలక్ష్మి తదితరులు పాల్గొని వీరయ్యకు శాలువాలు కప్పి సత్కరించారు.

# కమ్యూనిస్టులతోనే గ్రామాలు సస్యశ్యామలం

## సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య పిలుపు



**తొవ్వ స్వాగతం** నెల్లికుదురు, డిసెంబర్ 04

కమ్యూనిస్టులతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య అన్నారు గురువారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెడలోంచి వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టాన్ని, గిరిజనులకు గిరిజనేతరులకు అటవీ హక్కులచట్టం, సమాచార హక్కు చట్టం లాంటివి తేవడంలో కమ్యూనిస్టుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలకే పరిమితం తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా స్పందించినంత పేద ప్రజల జీవన స్థితిగతులపై స్పందించకపోవడం విచారకరమని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండాని మార్గమని అందుకోసం సిపిఎం బలపరచిన సర్పంచ్ అభ్యర్థి ఇసంపేల్లి సంగీత ను , వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న, మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, నాయకులు సత్యం, సత్యనారాయణ ,మచ్చ వెంకన్న ఎస్కే యాకోబు బోడ మంగ్యా, భూక్య బిక్షపతి ,పాయలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి టేకుల .....

## ప్రభుత్వ విప్ సమక్షంలో చేరిన యాదగిరి రెడ్డి



**తొవ్వ స్వాగతం ,ప్రతినిధి , డిసెంబర్ 04:**

తొర్రూరు మార్కెట్ మాజీ చైర్మన్ టేకుల యాదగిరిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొప్ప సంజీవరెడ్డి బిఆర్ఎస్ కు రాజీనామా చేసశారు సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సన్నిహితుడిగా వున్నా టేకుల యాదగిరి రెడ్డి తమ అనుచరులతో కలిసి ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.దీనితో నర్సింహులపేట రాజకీయాల్లో బి ఆర్ ఎస్ కు షాక్ తగిలినట్టుగా పార్టీవర్గాలు విశ్లేషిస్తున్నారు .

# అక్కున చేర్చుకుంటే అభివృద్ధి చేస్తా

## రత్తిరామ్ తండ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ సుజాత

**శివారు తండలలో జోరు ప్రచారం**



**తొవ్వ స్వాగతం ,నెల్లికుదురు, డిసెంబర్ 04**

మండలంలోని రత్తిరామ్ తండలో సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గుగులోత్ సుజాత బిక్షపతి ప్రచారాన్ని జోరేత్తించారు.గ్రామపంచాయతీ పరిధిలోని శివారు తండాల్లో గిరిజనులతో మమేకమై ఓటేయాలని అభ్యర్థించారు.గత అనేక సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై పనిచేశామని గుర్తు చేశారు. ప్రజలు అక్కున చేర్చుకు

# పార్వతమ్మ గూడెం సర్పంచ్, వార్డు సభ్యులకు నియామక పత్రాలు అందజేత

**తొవ్వ స్వాగతం నెల్లికుదురు, డిసెంబర్ 04**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని పార్వతమ్మ గూడెం సర్పంచ్, తో సహా ఏడు వార్డుల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా . మూడో వార్డు లో అభ్యర్థులు నామినేషన్ వేయడంతో ఎన్నిక జరగనున్నట్లు ఎన్నికల అధికారి వి చంద్ర ప్రకాష్ తెలిపారు. కాగా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏదల్ల పూలమ్మ, తోపాటు వార్డు సభ్యులు తోట యాకయ్య, గౌరబోయిన మనోజ, సంగే రవి, బోను మంజుల, మట్ట సులోచన యాకూబ్ రెడ్డి, మట్ట వెంకటరెడ్డి, కనుకుట్ల సరోజన లకు గురువారం నియామక పత్రాలను ఆయన అందించినట్లు తెలిపారు. ఈనెల 11న ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులున్నారు.






# క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించాలని వినతి

యాదాద్రి జిల్లా: భువనగిరి: .తొవ్వ ,స్వాగతం :డిసెంబర్ 4



ఈనెల 25 న జరుపుకునే "క్రిస్మస్ పండుగ" ను యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జ్ మైనారిటీ అధికారి జయమ్మ కు క్రిస్టియన్ సోదరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సి సి జిల్లా అధ్యక్షులు పాస్టర్ జాహంగీర్ మాట్లాడుతూ క్రిస్టియన్లు పవిత్రంగా జరుపుకునే యేసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ పండుగకు అధిక నిధులు మంజూరు చేసి, క్రిస్టియన్ సోదరులకు నాణ్యమైన కానుకలు , బహుమతులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ సి సి అధ్యక్షులు పాస్టర్ జాన్ జహంగీర్, ఆలేరు మండల అధ్యక్షులు రెవరెన్ పీటర్ బాబు, కోశాధికారి చిలుక సుధాకర్, ఎన్ సి సి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఇంజ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తండా అభివృద్దే ద్యేయంగా పనిచేస్తా.....

## బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిభూక్యా వినోద

.తొవ్వ ,స్వాగతం , నర్సింహులపేట, డిసెంబర్.04



తండా అభివృద్దే ద్యేయంగా పనిచేస్తానని భూక్య వినోద అన్నారు. గురువారం మండలంలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీకి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశానని ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కెసిఆర్ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. మా పాలన మాకేనని గిరిజనులకు అధికారం ఇచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆదరించి గెలిపించాలని కోరారు.

# డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటం ఆగదు

## ఉద్యమ కారుల రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్

.తొవ,స్వాగతం నర్సింహులపేట, డిసెంబర్.04



డిమాండ్లు నెరవేర్చేవరకు పాదయాత్ర ఆగదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాటం చేసిన ఉద్యమ కారుల డిమాండ్లను నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీలను నెరవేర్చలేదని, ఇప్పటికైనా ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ సీనన్న ఆధ్వర్యంలో శ్రీకాంతచారి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారుడు బొమ్మగాని వెంకన్న, ఆకుతోట సాయి కృష్ణ, బానోతు రమేష్, అంబరీష, నరసయ్య, గండి సతీష్, కోట వెంకటయ్య, మహ్మద్ ఖాజామియా,గండి సతీష్, కొండబత్తిని అనసూర్య తదితరులు ఉన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న రోటరీక్లబ్

## వికలాంగునికి కింటా బియ్యం, బట్టలు అందజేత

### కృత్రిమకాలుకు పూర్తి సహాయ సహకారం

.తొవ్వ ,స్వాగతం .డిసెంబర్ 04:




ఎన్నో సామాజిక సేవలు నిర్వహిస్తున్న మహబూబాబాద్ రోటరీక్లబ్ మరోమారు మానవత్వాన్ని చాటుకుంది. ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి దయనీయ జీవితం గడుపుతున్న ధర్మన్న కాలనీకి చెందిన సుధాకర్ కుటుంబానికి ఆసరాగా నిలిచింది. సంస్థ అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్, సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు వద్దుల సురేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో కింటా బియ్యంతో పాటు బట్టలను అందజేసినట్లు ట్రెజరర్ శంతన్ రామరాజు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత నెల ముప్పయో తేదీన రోటరీక్లబ్ నిర్వహించిన మెగాక్యాంపు ద్వారా సుధాకర్ అనే నిరుపేద వికలాంగునికి కృత్రిమకాలు అమరుస్తున్నట్టు తెలిపారు. అత్యంత దుర్భరంగా ఉన్న అతని ఆర్థిక స్థితికి చలించిపోయిన రోటరీక్లబ్ సభ్యులు వంట సామగ్రి అందించి వారికి ధైర్యాన్ని చెప్పామన్నాడు. రోటరీక్లబ్ అంటేనే భరోసా, నమ్మకం అని అన్నాడు. మానుకోట జిల్లాలో గత రెండు దశాబ్దాలుగా అలుపెరుగని సేవలు అందిస్తున్నామని అన్నాడు. జిల్లాలో పాఠశాలలకు, తండాలకు, ఏజన్సీ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో సైతం రోటరీ సేవలు విస్తరించాయని అన్నాడు. స్ఫూర్తిదాయకమైన సేవల్లో మహబూబాబాద్ రోటరీక్లబ్ ముందుకెళ్తోందని అన్నాడు.అనంతరం సహాయం అందుకున్న సుధాకర్ కుటుంబం రోటరీక్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రెజరర్ శంతన్ రామరాజు, సీనియర్ రొటేరియన్లు బిక్కి వెంకటేశ్వర్లు, బొనగిరి గిరిధర్ గుప్తా, వల్లాల రమేష్, వనమాల సురేష్, అచ్చ శ్రీనివాస్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు స్వప్న, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# గుండంరాజు పల్లి అభివృద్ధికి కృషి

.తొవ్వ ,స్వాగతం డోర్నకల్ ప్రతినిధిబీ



బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థిగా మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ తోడ్పాటుతో గుండంరాజు పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా ఎన్నికల బరి లో నిలిచినట్లు చెక్కల శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. బీసీ పేదింటి బిడ్డ గా ప్రజలు నన్ను ఆదరించాలని కోరారు. గ్రామంలో డబ్బు, పలుకుబడి కలిగిన వారు ఒక పక్క ఉండగా ప్రజల పక్షాన నిలబడేందుకు బరిలో నిలిచినట్లు తెలిపారు

# గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా,

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తవణం శైలజ,

**సంపాదించుకోవాలనే కోరికలు లేవు,**
**ఎమ్మెల్యే ఆశీస్సులతో అభివృద్ధికి నిధులు తెస్తా,**
**జనరల్ గా మళ్లీ అవకాశం రాదని పోటీ చేస్తున్న,**

.తొవ్వ ,స్వాగతం ప్రతినిధి, కురవి నవంబర్ 4,:

ఈనెల 17వ తేదీన జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ పార్టీ నాయకులతో కలిసి నామినేషన్ వేసినట్లు తవణం శైలజ అన్నారు. గురువారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా



కాంగ్రెస్ పార్టీ నుంచి తవణం శైలజ మిత్రపక్షమైన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి, తవణం సుఖేందర్ రెడ్డి, లతో కలిసి నామినేషన్ వేశారు. అనంతరం అనంతరం వారు మాట్లాడుతూ డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. సర్పంచ్ గా గెలిచి ఆస్తులు సంపాదించుకోవాలని కోరిక లేదని గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే తపన తాపత్రయం తోటే సిపిఐ పార్టీతో కలిసి పోటీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో ఎక్కువ నిధులు తీసుకొచ్చి ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దానని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జనరల్ గా అవకాశం రాబట్టే పోటీ చేస్తున్న అని అన్నారు. ఈసారి ఈసారి ఎన్నికలు అయిపోతే మల్లి 15 సంవత్సరాలు దాకా జనరల్ గా అవకాశాలు రావని ఉద్దేశంతోటే నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాము అని మీరందరూ అనుకుంటే సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తవణం శైలజ కు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధి పదంలో నడిపిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో డాక్టర్ రామచంద్రనాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించటం ఒక అయ్యగారిపల్లి గ్రామంలోనే 400 ఓట్లు పైచిలుకు కాంగ్రెస్ పార్టీకి పోలయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తవణం శైలజ కు అత్యధిక ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి. బండి నవనీత లక్ష్మారెడ్డి. సీనియర్ నాయకులు వేమిశెట్టి ప్రసాద్. మాజీ ఉపసర్పంచ్ దూదిమట్ల లింగన్న, చిట్టపరెడ్డి రాంరెడ్డి, తవణం నాగిరెడ్డి. నల్లు మధుసూదన్ రెడ్డి. మహమ్మద్ పాషా, తవణం శ్రీముఖ రెడ్డి, బుర్ర సమ్మయ్య, బుడిగ పిచ్చయ్య, బజ్జూరి చైతన్య రెడ్డి, శ్రీపాద పూర్ణ చారి, నూకల రామచంద్రు, బొల్లు వెంకన్న. కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
శుక్రవారం,05-12-2025
జిల్లా వార్తలు

# గురు స్వామి నటరాజ్ ఆధ్వర్యంలో మహా పడిపూజ,



## గురు స్వామి నటరాజ్ ఆధ్వర్యంలో మహా పడిపూజ,
## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి,
## హిందూ ధర్మాన్ని హిందూ సాంప్రదాయాన్ని పాటించాలి,
## క్రిస్టియన్ ఫార్వర్డ్ మహిళలు హిందూ ధర్మాన్ని స్వీకరించారు,
## గురు స్వామి అనుగోజు నటరాజ్ స్వామి,

**.తొవ్వ ,స్వాగతం ప్రతినిధి, కురవి (టేకులపల్లి) నవంబర్ 4,**

స్వామియే శరణం అయ్యప్ప అని శరణు ఘోషతో 18 వ పడి గురుస్వామి అనుగోజు నటరాజ్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా మహా పడిపూజ నిర్వహించినట్లు అఖిలభారత అయ్యప్ప సంఘం ఉపాధ్యక్షులు జితేందర్ శర్మ స్వామి అన్నారు. బుధవారం రాత్రి విశ్వవసూ నామ సంవత్సరం మార్గశిర మాసం పౌర్ణమి రోజున టేకులపల్లి మండలం లోని బేతంపూడి గ్రామంలో 18 వ పడి గురుస్వామి అనుగోజు నటరాజ్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా వైభవ పేతంగా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించినట్లు గురుస్వామి నటరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు టేకులపల్లి మండల ప్రజలు బేతంపూడి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ స్వామి శరణం అయ్యప్పను నిత్యం వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ




మహా పడిపూజకు విశిష్ట అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రశాంతి హాస్పిటల్, ఖమ్మం యజమాన్యం ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి యొక్క ఆశీస్సులు తీసుకున్నారు. నా యొక్క 18వ పడి సందర్భంగా స్వామివారి కటాక్షంతో అనుగ్రహంతో నిత్యం ఆయన జపంతో స్మరించే నేను పడిపూజ నిర్వహించాలని అనుకున్నదే తడవుగా స్వామి వారే వచ్చి సంకల్పం చేసినట్లు ఆయన తెలిపారు. అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. బేతంపూడి గ్రామంలోని స్వాముల తోపాటు మండల కేంద్రంలో ఉన్న స్వాములు ఇల్లందు మండలంలోని స్వాములు చత్తీస్గడ్ రాష్ట్ర స్వాములు సహకారంతో ఈ మహా పడిపూజ ఎలాంటి ఆటంకాలు తో పాటు వరుణ్ దేవుడి ఆటంకం కలగ కుండా జరిగిందని అన్నారు. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న వారు 41 రోజులు కాకుండా 48 రోజులు దీక్ష (కొనసాగాలని) చేయాలని అన్నారు. క్రిస్టియన్ ఫార్వర్డ్ తీసుకున్న మహిళలు ముగ్గురు హిందూ ధర్మ సాంప్రదాయాన్ని స్వీకరించి హిందూ ధర్మ ప్రచార ఆధ్వర్యంలో పనిచేస్తామని అన్నారు. హిందూ ధర్మం తీసుకున్న మహిళలకు చీర సారె పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో గురుస్వాములు గుడ మోహన్ రావు స్వామి, వెంకన్న స్వామి, శ్రీను స్వామి, చిలువేరు రాము స్వామి, సురేష్ స్వామి, రమేష్ స్వామి, శోభన్ స్వామి, పూర్ణ స్వామి, మోహనా చారి స్వామి, శ్రీనివాస్ చారి స్వామి, సీతు స్వామి, పూర్ణ స్వామి, వడ్లకొండ వీరమల్లు, నరేందర్ స్వామి, కన్నె స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తి ని చాటుకోండి

## మానవ సంబంధాలు ముఖ్యం

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామసహాయం సత్యనారాయణ రెడ్డి

**.తొవ్వ ,స్వాగతం , డోర్నకల్ ప్రతినిధి:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థులు డా బీమ్ రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని చాటుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామసహాయం సత్యనారాయణ రెడ్డి కోరారు. మండలంలోని తానంచర్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ అభ్యర్థి ప్రత్యర్థి మధ్య స్నేహపూర్వక వాతావణం ఉండాలని వ్యక్తిగత కక్ష కార్పణ్యాలకు చోటు లేకుండా మసులుకోవాలని కోరారు. అనవసరమైన ఖర్చులు పెట్టి అప్పుల పాలు కావద్దని లేని పోనీ ఘర్షణలతో కేసుల పాలు కావద్దని కోరారు. కేసులతో ఉజ్వల భవిష్యత్ దూరం కానుందని విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల పోటీ ఈ రోజు ఉంటుందని జీవిత కాలం గ్రామాల్లో కలిసి మెలసి ఉండవలసి ఉంటుందన్నారు. గెలిచిన ఓడిన సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి మనందరి బాధ్యత అన్నారు.

# సీనియర్ ఈనాడు జర్నలిస్ట్ మల్లేశం ను పరామర్శించిన బాలసాని సురేష్ గౌడ్ .

తొవ్వ స్వాగతం ప్రతినిధి:నర్సంపేట, డిసెంబర్ 04,





స్టేట్ సీనియర్ ఈనాడు జర్నలిస్ట్ ఆకారపు మల్లేశం మాతృమూర్తి లక్ష్మి నర్సమ్మ ఇటీవల అనారోగ్యం తో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణా స్టేట్ హై కోర్ట్ మాజీ ఏపీపి, బార్ కౌన్సిల్ మెంబెర్ అభ్యర్థి బాలసాని సురేష్ గౌడ్ గురువారం మల్లేశం తల్లి లక్ష్మి నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు.అనంతరం మల్లేశం ను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హెల్త్ అసిస్టెంట్ గోడిశాల భాస్కర్ గౌడ్, అంబాల వేణు గౌడ్,విజయ్ గౌడ్, కోర్లపాటి వంశీ, గోడిశాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్ధికి సిపిఐ పార్టీ మద్దతు

యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:డిసెంబర్ 4



రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గరికే సత్యనారాయణ గెలుపుకు సిపిఐ పార్టీ మద్దతిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ తెలిపారు. గురువారం నాడు కాంగ్రెస్,సిపిఐ పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చర్చల అనంతరం సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి గరిక సత్యనారాయణ గెలుపుకు మద్దతిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, ఎండి నాజర్, బొడ్డు సురేందర్ రావు, గోదాసు శ్రీమన్నారాయణ, ఎండి అక్రమ్, కోట సుధాకర్, రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య మరియు ఇరు పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో అక్రమ మద్యం సీజ్ :

## ఎస్సై యుగేందర్ గౌడ్




**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ స్వాగతం ప్రతినిధి:**

**డిసెంబర్ 4**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే పక్కా సమాచారంతో వలిగొండ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. గ్రామానికి చెందిన పబ్బు వెంకటేష్ తండ్రి సాయిలు ,తన కిరాణా షాపులో అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి యుగేందర్ గౌడ్ తెలిపారు

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి.

## ఎంపీడీవో వనపర్తి అద్వేత.

**ఖానాపూర్, డిసెంబర్ 04, తొవ్వ స్వాగతం ప్రతినిధి:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నీ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు మరియు తల్లిదండ్రులు దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. మరియు ఈ




కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ శ్రీదేవి విద్యార్థులే దేశ భవిష్యత్తు జ్ఞానంతో ముందుకు సాగుదాం అని అన్నిరంగాలలో ముందుకు వెళ్లాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని మాట్లాడుతూ కోరడంజరిగింది.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగ ఎంపీడీవో అద్వైత మరియు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానఉపాధ్యాయుడు కుమారస్వామి మరియు సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతిమాట్లాడుతూ ఎవరిని చిన్నచూపు చూడొద్దని దివ్యాంగ పిల్లలు విద్య వైద్య రంగాలలో ముందుండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు రాజకుమార్, రవి , ఈరియ,ఐటీ ఆర్ పి మహేందర్, రజనీ, మిస్ కోఆర్డినేటర్ రాజేందర్, సి ఓ శశిధర్ , సి ఆర్ పి భాస్కర్, రమేష్, శ్రీను ,మెసెంజర్ జ్యోష్నపాల్గొన్నారు.

# తొర్రూరు మండలం అమర్సింగ్ తండాలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు..

తొవ్వ ,ప్రతినిధి , డిసెంబర్ 04:

తొర్రూరు మండలం అమర్సింగ్ తండా గ్రామంలో గ్రామానికి చెందిన %దీ=వా% సోషల్ మీడియా ఇన్‌చార్జ్, 8వ వార్డు అధ్యక్షులు అలాగే భూక్య సాగర్ (మాజీ టీఆర్ఎస్ 3వ వార్డు అధ్యక్షుడు) సహా పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామస్థుల అభివృద్ధి కోసం, కాంగ్రెస్ సిద్ధాంతాలకు మద్దతుగా ఈ చేరికలు జరిగాయని నేతలు తెలిపారు..

Published and printed by; MUKESH VEERANTI.TGTEL/ 25/A0977.Cell no ;9398236146.7075529993. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIRZADHIGUDA,MEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

TGTEL/25/A0577
తొవ్వ స్వాగతం
శుక్రవారం,05-12-2025
జిల్లా వార్తలు

## 108 ఈఎంటీ, పైలట్ల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగింపు.
### -ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్.



బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 4.

రాష్ట్ర అత్యవసర వైద్య సేవల బలోపేతానికి భాగంగా ఖమ్మంలో నిర్వహించిన 108 అంబులెన్స్ ఈఎంటీలు మరియు పైలట్ల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన,నాణ్యమైన చికిత్స అందించేందుకు అవసరమైన సాంకేతిక మరియు వైద్య నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.దిగ్గజమైన ఈ శిక్షణా కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు అత్యవసర సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి,డెలివరీ సమయంలో ఎదురుకావచ్చిన క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి, ప్రసవ



సమయంలో భద్రతా ప్రమాణాలు ఎలా పాటించాలి,ప్రాథమిక చికిత్స నుండి పూర్తి అసిస్ట్ వరకు ఏ విధంగా వ్యవహరించాలి వంటి అంశాలపై విపులంగా బోధించారని బయ్యారం మండల 108 అంబులెన్స్ ఈఎంటీ వేమిశెట్టి నరేష్ తెలిపారు.ప్రత్యేకంగా రూపొందించిన మ్యానిక్యూన్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తూ ప్రసవ విధానాలను ప్రత్యక్షంగా చూపించారన్నారు.ఈ ప్రోగ్రాంకి ప్రత్యేకంగా హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి ఆన్ జాబ్ ట్రైనర్ పార్వతమ్మ క్లాసులు బోధించారు.ఈ కార్యక్రమంలో ఈఎంటీలు బత్తిని మహేష్,దుర్గప్రసాద్,సతీష్,మనోహర్ అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన అనేక మంది ఈఎంటీలు మరియు పైలట్లు పాల్గొని శిక్షణ పొందారు. పాల్గొన్న వారు ఈ శిక్షణ తమ సేవా నైపుణ్యాలను మరింతగా పెంచిందని అభిప్రాయపడ్డారు.సమాజానికి అత్యవసర సమయంలో అత్యుత్తమ వైద్య సహాయం చేరేలా 108 సిబ్బంది చేస్తున్న సేవలను ఈ కార్యక్రమం మరొక మెట్టు ముందుకు తీసుకెళ్లిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## తెలంగాణ సీనియర్ వీడియో జర్నలిస్టు దామోదర్ మృతి



**తొవ్వ స్వాగతం పతినిధి ,డిసెంబర్ 04:**
తెలంగాణ సీనియర్ వీడియో జర్నలిస్టు దామోదర్ మృతి చాల విచారరాకరమని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు గురువారం గాంధీ ఆసుపత్రిలో తెలంగాణ సీనియర్ వీడియో జర్నలిస్టు దామోదర్ మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు బీఆర్ఎస్ అధినేత పార్టీ స్థాపించిన తొలినాటి నుంచి తెలంగాణ ఉద్యమ వార్తల కవరేజ్‌లో చురుకుగా పాల్గొనే వాడని గుర్తు చేసుకున్న కేటి ఆర్, దామోదర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులతో మాట్లాడిఅండగా ఉంటామన్నారు

## బాలుడిపై కుక్కల దాడి..

### సుమోటోగా కేసు స్వీకరణ 29లోపు నివేదిక అందజేయాలని ఆదేశం

# మానవహక్కుల సంఘం సీరియస్




**తొవ్వ స్వాగతం,డిసెంబర్ 09:**
హయతనగర్ శివగంగా కాలనీలో ఎని మిదేళ్ల మూగ బాలుడిపై వీధి కుక్కలు. దాడి చేసి చెవితో పాటు శరీరం మొత్తం తీవ్రంగా గాయపర్చడం పట్ల రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ప్రజా భద్రత పై సందేహంగా మారిందని, వీధికు క్కల నియంత్రణలో లోపాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని అభిప్రాయపడింది. పత్రికలలో ప్రచురితమైన కథనాల ఆధారంగా సంఘటనను సుమోటోగా తీసుకున్న హెస్ఆర్సీ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఈనెల 29వ తేదీలోగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్ విచారణ నివేదిక తమకు అందజేయా లని జీహెచ్ఎంసీ కమిషనర్, రంగారెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. బాలుడి ప్రస్తుత వైద్య స్థితి, కుక్కల స్టెరిలైజేషన్, నియంత్రణ చర్యల స్థితి, అలా గే సుప్రీం కోర్టు ఆదేశాల అమలుపై స మగ్ర నివేదికలను సమర్పించాలని జస్టి స్ షమీమ్ అక్తర్ వారిని ఆదేశించారు






## తీన్మార్ మల్లన్నఆఫీస్ ఎదురుగా ఆత్మహత్య యత్నం



**తొవ్వ స్వాగతం,, సిటీ బ్యూరో ,డిసెంబర్ 04:**
తీన్మార్ మల్లన్నఆఫీస్ ఎదురుగా యువకుడు ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు వివరాల్లోకి వెళితే గురువారం సాయంత్రం సాయి (30) అనే యువకుడు తీన్మార్ మల్లన్న ఆఫీస్ కి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని ప్రధాన పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని దీనిపై పోరాటం చేయాలని తీన్మార్ మల్లన్న నీ కలిసేందుకు వచ్చానని స్టాఫ్ తో చెప్పారు.. మల్లన్న ఆఫీసులో లేరని రేపు ఉదయం రావాలని చెప్పి పంపించారు.. అక్కడి నుండి కిందకి వచ్చిన ఆయన %ు% న్యూస్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నారు.. గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పి ఆ యువకున్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు..ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమం గా ఉందని తెలుస్తుంది.దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు

**గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి అభ్యర్థుల గెలుపు ఓటముల పై మేజర్ గ్రామ పంచాయతీల ప్రత్యేక కథనలు రేపటి సంచికలో**



## ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన

### సిపి...



**తొవ్వ స్వాగతం , డిసెంబర్ 04:**
నేడు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటన సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ రెవెన్యూ అధికారులతో ముఖ్య మంత్రి పర్యటించే ప్రదేశాలను సందర్శించి పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సభాస్థలవేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ముఖ్య మంత్రి భద్రతకై తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.

## హైదరాబాద్‌లో మరో దారుణ హత్య



**తొవ్వ స్వాగతం ,డిసెంబర్ 22:**
హైదరాబాద్‌లోని రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటాపూర్ ప్రాంతంలో జునైద్ (30) అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని కత్తులతో దారుణంగా పొడిచి హత్య చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లావాదేవీల కారణంగానే ఈ హత్య జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు.

## సర్పంచ్ పోటీకి ఒకరు కూడాలేరు

**తొవ్వ ,ప్రతినిధి ,డిసెంబర్ 04::**
ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ఒకరికుడా లేరు ఒక్కరు కూడా లేని ఎస్టీ మహిళకు సర్పంచ్ రిజర్వేషన్ సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ అవ్వడం, ఆ గ్రామంలో ఒక్క ఎస్టీ మహిళ కూడా లేకపోవడంతో ఒక్క నామినేషన్ కూడా వేయలేదు వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా అనుముల మండలం పేరూరు గ్రామంలో సర్పంచ్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ చేసిన ప్రభుత్వంఅయితే గ్రామంలో ఎస్టీ మహిళ ఎవరు లేకపోవడంతో, ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదుఎనిమిది వార్డుల్లో నాలుగు వార్డులు ఎస్టీలకు కేటాయించడంతో, ఎన్నికలను బహిష్కరించిన అన్ని పార్టీల నేతలు



https://epaper.thovvanews.in

TGTEL/25/A0977

శుక్రవారం ,05-12-2025

# అవ్వా యువకున్ని ఓటేసి గెలిపించు

## ఇంద్రపాలనగరం బీఆర్ఎస్ అభ్యర్థి గర్దాస్ విక్రమ్



**యాదాద్రి జిల్లా:రామన్నపేట తౌవ్వ స్వాగతం ప్రతినిధి: డిసెంబర్ 4**

అవ్వా నేను యువకుడ్ని సర్పంచ్ గా మన గ్రామంలో పోటీ చేస్తున్న నీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించు అని మండలంలోని ఇంద్రపాలనగరం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గర్దాస్ విక్రమ్ ప్రచారంలో భాగంగా ఓ వృద్ధురాలిని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బుధవారం నాడు 8,9,10 వార్డులలో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. మంచినీటి సమస్య, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడతానని అన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కెల్లా ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి నాకు ఓటేయాలని కోరారు.

# సర్నేనిగూడెంను అభివృద్ధి పథంలో నడిపిస్తా

## బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్ర గంగయ్య



**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తౌవ్వ ప్రతినిధి:డిసెంబర్ 4**

రామన్నపేట మండల పరిధిలోని సర్నేనిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్ర గంగయ్య అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొన్నారు. జిపి పరిధిలోని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానని వారు తెలిపారు.

# బయ్యారంలో దొంగలు హల్‌చల్...!

## -మూడు విద్యుత్ మోటర్లు ఎత్తుకెళ్లిన దొంగలు

**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 4.**

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న రైతుల వ్యవసాయ విద్యుత్ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.మండల కేంద్రంలోని స్మశానవాటిక రోడ్డులో దూదిపాల రమాదేవి,కొత్త లక్ష్మణరావు,పరస రవి వ్యవసాయ క్షేత్రాలను దోమకొండ యాదగిరి, కుంసోత్ శ్రీను కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తున్నారు.బుధవారం రాత్రి మూడు 5 హెచ్ పి విద్యుత్ మోటార్లు దొంగలు విద్యుత్ వైర్లను తొలగించి, మోటార్లతో సహా ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు తెలిపారు.గురువారం ఉదయం వారి వ్యవసాయ క్షేత్రాల వద్ద విద్యుత్ మోటర్లు లేకపోవడంతో దొంగలు ఎత్తికెళ్లినట్లు విషయం రైతులు గమనించినట్లు తెలిపారు.దీనిపై గురువారం స్థానిక పోలీస్ స్టేషనులో కౌలు రైతులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# తక్కువ పెట్టుబడితో

# అధిక లాభాలిచ్చే పంట ఆయిల్ పాం సాగు!

## కిసాన్ మేళా లో ఆయిల్ పాం లాభాలు వివరించిన,

## తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి










**తౌవ్వ ,స్వాగతం ,ప్రతినిధి ,డిసెంబర్ 03:**

చేగోరు మండలం: కన్నహ ఆశ్రమం లో జరుగుతున్న రెండు రోజుల కిసాన్ మేళా లో రెండో రోజు గురువారం పామాయిలుతోట సాగు పై రైతులకు అవగాహనా సధస్సునిర్వహించారు .ఈ సభలో తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొని . మాట్లాడుతు తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను అందించి ఆర్థిక ఎదుగుదలకు కారణమయ్యే ఆయిల్ పామ్ (%ూఱశ్రీ ూఖశ్రీఎ%) సాగుకు రైతులు ముందుకురావాలని రైతులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పామాయిలు సాగు కు అధిక ప్రాధాన్యత నిస్తున్నారని పేర్కొన్నారు.వ్యవసాయం పై అనుభవం వున్నా శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు గారు వ్యవసాయ శాఖ మంత్రి గా రైతుల సంక్షేమము నిరంతరం ఆలోచిస్తూ ఆయిల్ పాం హబ్ గా తెలంగాణ రాష్ట్రము ను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.చైర్మన్ తో పాటు పాల్గొన్న తెలంగాణ ఆయిల్ పాం రైతు సంక్షేమ సంఘము అధ్యక్షులు రైతు నేస్తం అవార్డు గ్రహిత శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతు తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను అందించి ఆర్థిక ఎదుగుదలకుకారణమయ్యే ఆయిల్ పామ్ (%ూఱశ్రీ ూఖశ్రీఎ%) సాగుకు తెలంగాణ జిల్లా లలోని రైతులుముందుకురావాలని పిలుపు నిచ్చారు.పామాయిలు తోట పై అనుభవం వున్నా అధికారి రాజశేఖర్ రెడ్డి సధస్సు లో మాట్లాడు తూ య జమాన్య పద్ధతులు పాటించాలన్నారు ఆయిల్ పామ్ పీచు వేరు వ్యవస్థ,వేర్లు వేర్లు పైపైనే ఉంటాయి.మొక్క నాటిన మొదటి సంవత్సరం నుంచి ఒక మీటరు రెండో ఏడాది రెండు మీటర్లు,మూడో సంవత్సరం మూడు మీటర్లు ఎడం వదిలి అంతర కృషితో పాటు అంతర పంటలు సాగు చేసుకోవాని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఓఎస్డి శ్రీ అడప కిరణ్ కుమార్ గారు,%ూజూ౦% మేనేజర్ ప్రవీణ్ రెడ్డి,ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కార్యకర్త వరిపల్లి మురళిఅమ్మానాన్నలను కోల్పోవడం చాలా బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**తౌవ్వ స్వాగతం,నెల్లికుదురు, డిసెంబర్ 04**

ఇటీవలే కొద్ది రోజుల వ్యవధిలోనే మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త వరిపల్లి మురళి అమ్మానాన్నలు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ విచారం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని మురళి గృహానికి విచ్చేసి వారి నాన్నగారి చిత్రపటానికి మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి వరిపల్లి వెంకటేష్ లతో కలసిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద దంపతులు ఇలా అకస్మాత్తుగా మృతి చెందడం తననుకలచివేసిందన్నారు. కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని అదేవిధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. బారాస కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మనోధైర్యం కోల్పోవద్దని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, నెల్లికుదురు సర్పంచ్ అభ్యర్థి పులి రామచంద్రు, పట్టణ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆది రెడ్డి, కుటుంబ సభ్యులు వరి పల్లి మల్లయ్య, ఉప్పలయ్య, లక్ష్మయ్య, లింగయ్య ,నరేష్ తదితరులున్నారు.